# ప్రాజెక్ట్ పని

1. ఇచ్చిన ప్రాజెక్ట్ పనిని చేయుటకు విద్యార్థులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి.
2. విద్యార్థులు తనకు నచ్చిన విధంగా సమాచారాన్ని సేకరించుకోవాలి. అంటే ఇతరుల దగ్గర లేదా పత్రికలు, పుస్తకాల నుండి సేకరించుకోవాలి.
3. ఒకరికి ఇచ్చిన ప్రాజెక్ట్ పనిని మరొకరికి ఇచ్చిన ప్రాజెక్ట్ పనితో పోల్చకూడదు.
4. విద్యార్థి చేసిన ప్రయత్నానికి మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలి.
5. సేకరించిన సమాచారానికి రెండవ ప్రాధాన్యతను ఇవ్వాలి.
6. చేతి వ్రాతకు అంతగా ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం లేదు. కానీ స్పష్టత మరియు నివేదికకు కొంత ప్రాధాన్యం ఇవ్వాలి.

## మన పాఠశాలల స్థాయిలో ఇవ్వదగిన ప్రాజెక్టులు మరియు అవి రాసే విధానము

### మొదటి రకం: సమాచారాన్ని సేకరణకు చెందిన ప్రాజెక్టులు - వ్రాసే విధానం

1. ప్రాజెక్టు లక్ష్యము: ఇక్కడ ఇచ్చిన ప్రాజెక్టు యొక్క లక్ష్యము రాయాలి
2. ప్రాజెక్టును నిర్వహించిన విద్యార్థి/విద్యార్థుల పేర్లు: వ్యక్తిగత ప్రాజక్టుకు ఆ విద్యార్థి పేరు మరియు గ్రూపు ప్రాజెక్టు అయితే గూపు లోని అందరు విద్యార్థుల పేర్లు రాయాలి.
3. ప్రణాళిక: గ్రూపు ప్రాజెక్టు అయితే గ్రూపు లోని వారు ఒక్కొక్కరు ఒక్కొక్క పని చేసేలా పనిని విభజించుకోవాలి. ఎవరెవరు ఏ పని చేసారో రాయాలి.
4. సేకరించిన సమాచారము: ఇక్కడ సేకరించిన సమాచారాన్ని వివరంగా వ్రాయాలి. సమాచారాన్ని ఆకర్షణీయంగా పేరాల రూపంలో గానీ లేదా పాయింట్ల రూపంలోగానీ రాయవచ్చు. అవసరమైతే సమాచారానికి చక్కని చిత్రాలను చేర్చి మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దవచ్చు.
5. ముగింపు: సేకరించిన సమాచారాన్ని గురించిన ముఖ్య విషయాలను ఇక్కడ వ్రాయాలి.
6. సమాచార సేకరణకు ఉపయోగించిన వనరులు: ఎక్కడి నుంచి సమాచారాన్ని సేకరించారన్నది ఇక్కడ వ్రాయాలి. పుస్తకాల నుంచి సేకరించినట్లయితే, ఆ పుస్తకం పేరు, రచయిత వివరాలను రాయాలి. ఒకవేళ సమాచారాన్ని ఇంటర్‌నెట్ నుంచి సేకరించినట్లయితే, సేకరించిన వెబ్‌సైట్ అడ్రస్‌ను రాయాలి. సేకరించిన సమాచారం యొక్క విశ్వసనీయతను ఇది తెలియచేస్తుంది.
7. కృతజ్ఞతలు: సమాచార సేకరణలో సహకరించిన ఉపాధ్యాయ బృందానికి, ఇంటర్‌నెట్ సెంటం వారికి, పుస్తకాలు ఇచ్చిన వారికి మరియు సహకరించిన ఇతరులందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తూ ప్రాజెక్టు నివేదికను ముగించాలి.

## రెండవ రకం: సర్వేలను నిర్వహించడం, సేకరించిన అంశాలను ప్రదర్శించడం

1. ప్రాజెక్టు లక్ష్యము: ఇక్కడ ఇచ్చిన ప్రాజెక్టు యొక్క లక్ష్యము రాయాలి
2. ప్రాజెక్టును నిర్వహించిన విద్యార్థి/విద్యార్థుల పేర్లు: వ్యక్తిగత ప్రాజక్టుకు ఆ విద్యార్థి పేరు మరియు గ్రూపు ప్రాజెక్టు అయితే గూపు లోని అందరు విద్యార్థుల పేర్లు రాయాలి.
3. ప్రణాళిక: గ్రూపు ప్రాజెక్టు అయితే గ్రూపు లోని వారు ఒక్కొక్కరు ఒక్కొక్క పని చేసేలా పనిని విభజించుకోవాలి. ఎవరెవరు ఏ పని చేసారో రాయాలి. ముందుగా సర్వే నిమిత్తం అడగవలసిన ప్రశ్నల జాబితా తయారుచేసుకోవాలి. ఎంతమంది దగ్గర నుండి సమాచారాన్ని సేకరించాలి అన్న దాన్ని బట్టి విద్యార్థులు గ్రూపులుగా ఏర్పడాలి. సర్వే నిర్వహించడానికి అనువైన సమయం, తేదీలతో ముందుగానే ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి.
4. సర్వే - ప్రశ్నల జాబితా: సర్వేలో అడగాలని నిర్ణయించుకున్న ప్రశ్నల జాబితాను సిద్ధం చేసుకోవాలి. దానిని ఇక్కడ అంటించాలి.
5. సేకరించిన సమాచారం : సర్వే ద్వారా సేకరించిన సమాచారాన్ని ఇక్కడ వ్రాయాలి. రాతపూర్వకంగా సమాచారాన్ని సేకరించినట్లయితే, వాటిని ఇక్కడ పొందుపరచాలి.
6. సమాచార విశ్లేషణ : సర్వేలో సేకరించిన సమచారాన్ని పట్టిక రూపంలోకానీ, చిత్రాల రూపంలోకానీ, గ్రాఫ్‌ల రూపంలో కానీ లేదా ఇతర అనువైన రూపంలో ఇక్కడ ప్రదర్శించాలి.
7. పరిష్కారములు లేదా సూచనలు: సర్వే ద్వారా తెలిసిన అంశాల్ని విశ్లేషించి సమస్యకు పరిష్కారాన్ని సూచించాలి. లేదా తగు సూచనలు ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో సమస్యను పునరావృతం కాకుండా ఉండేలా చూడాలి. అటువంటి పరిష్కారాలు లేదా సూచనలను ఇక్కడ వ్రాయాలి
8. ముగింపు: సర్వేను నిర్వహించిన విధానము, గ్రూపు వ్యవహరించిన తీరు, సేకరించిన సమాచారము, విశ్లేషణలో వచ్చిన ఫలితాలను గురించి ఇక్కడ వ్రాయాలి.
9. వనరులు మరియు పరిశీలన పుస్తకములు: ఎక్కడి నుంచి సమాచారాన్ని సేకరించారన్నది ఇక్కడ వ్రాయాలి. పుస్తకాల నుంచి సేకరించినట్లయితే, ఆ పుస్తకం పేరు, రచయిత వివరాలను రాయాలి.
10. కృతజ్ఞతలు: సమాచార సేకరణలో సహకరించిన ఉపాధ్యాయ బృందానికి, ఇంటర్‌నెట్ సెంటర్ వారికి, పుస్తకాలు ఇచ్చిన వారికి మరియు సహకరించిన ఇతరులందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తూ ప్రాజెక్టు నివేదికను ముగించాలి.

## మూడవ రకం: నమూనాలను, ప్రత్యామ్నాయ పరికరాలను రూపొందించడం

1. ప్రాజెక్టు లక్ష్యము: ఇక్కడ ఇచ్చిన ప్రాజెక్టు యొక్క లక్ష్యము రాయాలి
2. ప్రాజెక్టును నిర్వహించిన విద్యార్థి/విద్యార్థుల పేర్లు: వ్యక్తిగత ప్రాజక్టుకు ఆ విద్యార్థి పేరు మరియు గ్రూపు ప్రాజెక్టు అయితే గూపు లోని అందరు విద్యార్థుల పేర్లు రాయాలి.
3. ప్రణాళిక: గూపు ప్రాజెక్టు అయితే గ్రూపు లోని వారు ఒక్కొక్కరు ఒక్కొక్క పని చేసేలా పనిని విభజించుకోవాలి. ఎవరెవరు ఏ పని చేసారో రాయాలి. నమూనా లేదా ప్రత్యామ్నాయ పరికరాన్ని తయారుచేయడానికి సిద్ధం

చేసుకున్న ప్రణాళికను ఇక్కడ రాయాలి.

4. నమూనా లేదా పరికరం రూపొందించడానికి కావలసిన పరికరాల జాబితా : మీరు తయారు చేయ దలచుకున్న నమూనా లేదా పరికరం తయారుచేయడానికి కావలసిన పరికరాల జాబితాను ఇక్కడ వ్రాయాలి.
5. నమూనా లేదా పరికరం రూపొందించడానికి నిర్వహించిన సోపానాలు : పాయింట్ల రూపంలో నమూనా లేదా పరికరం రూపొందించిన విధానాన్ని రాయాలి.
6. నమూనా లేదా పరికరానికి సంబంధించిన చిత్రాలు, అదనపు సమాచారం: నమూనా లేదా పరికరం సంబంధించి న చక్కని చిత్రాలను, ఆయా పరికరాలకు సంబంధించిన వివరాల గురించి ఇక్కడ వ్రాయాలి.
7. ముగింపు: నమూనా లేదా పరికరానికి సంబంధించిన సమాచారాన్ని గురించిన ముఖ్య విషయాలను ఇక్కడ వ్రాయాలి.
8. వనరులు మరియు పరిశీలన పుస్తకములు: ఎక్కడి నుంచి సమాచారాన్ని సేకరించారన్నది ఇక్కడ వ్రాయాలి. పుస్తకాల నుంచి సేకరించినట్లయితే, ఆ పుస్తకం పేరు, రచయిత వివరాలను రాయాలి.
9. కృతజ్ఞతలు: సమాచార సేకరణలో సహకరించిన ఉపాధ్యాయ బృందానికి, ఇంటర్నెట్ సెంటర్ వారికి, పుస్తకాలు ఇచ్చిన వారికి మరియు సహకరించిన ఇతరులందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తూ ప్రాజెక్టు నివేదికను ముగించాలి.

## నాల్గవ రకం : పటచిత్రాలను సేకరించడం, ప్రదర్శించడం

1. ప్రాజెక్టు లక్ష్యము: ఇక్కడ ఇచ్చిన ప్రాజెక్టు యొక్క లక్ష్యము రాయాలి
2. ప్రాజెక్టును నిర్వహించిన విద్యార్థి/విద్యార్థుల పేర్లు: వ్యక్తిగత ప్రాజక్టుకు ఆ విద్యార్థి పేరు మరియు గ్రూపు ప్రాజెక్టు అయితే గూపు లోని అందరు విద్యార్థుల పేర్లు రాయాలి.
3. ప్రణాళిక: పటాలను లేదా చిత్రాలను సేకరించడానికి తగిన వనరులు, తేదీ, సమయాలతో ముందుగా ప్రణాళికను రూపొందించుకోవాలి.
4. సేకరించిన పటములు లేదా చిత్రాలను ప్రదర్శించుట: సేకరించిన పటములు లేదా చిత్రాలను ఒక కమ పద్ధతిలో ప్రాజెక్టు పుస్తకంలో అతికించాలి. ఆ చిత్రాలకు లేదా పటములకు చక్కని బోర్డర్‌ను గీసి ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి. ప్రతి చిత్రానికి సంబంధించిన పేరు లేదా వివరము అందంగా చిత్రం దాని క్రింద రాయాలి.
5. ముగింపు: ప్రాజెక్టును నిర్వహించిన విధానము, గ్రూపులోని వారు వ్యవహరించిన తీరు, సేకరించిన పటములను పరిశీలించినపుడు వచ్చిన ఆలోచనల గురించి ఇక్కడ వ్రాయాలి.
6. వనరులు మరియు పరిశీలన పుస్తకములు: చిత్రాల సేకరణలో ఉపయోగించుకున్న వనరులు లేదా పుస్తకాల నుంచి సేకరించినట్లయితే, ఆ పుస్తకం పేరు, రచయిత వివరాలను రాయాలి.
7. కృతజ్ఞతలు: సమాచార సేకరణలో సహకరించిన ఉపాధ్యాయ బృందానికి, ఇంటర్నెట్ సెంటర్ వారికి, పుస్తకాలు ఇచ్చిన వారికి మరియు సహకరించిన ఇతరులందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తూ ప్రాజెక్టు నివేదికను ముగించాలి

## ఐదవ రకం : ప్రయోగాలు చేసే ప్రాజెక్టులు

1. ప్రాజెక్టు లక్ష్యము: ఇక్కడ ఇచ్చిన ప్రాజెక్టు యొక్క లక్ష్యము రాయాలి
2. ప్రాజెక్టును నిర్వహించిన విద్యార్థి/విద్యార్థుల పేర్లు: వ్యక్తిగత ప్రాజక్టుకు ఆ విద్యార్థి పేరు మరియు గ్రూపు ప్రాజెక్టు అయితే గూపు లోని అందరు విద్యార్థుల పేర్లు రాయాలి.
3. ప్రణాళిక: అనుకున్న ప్రయోగాన్ని నిర్వహించడానికి తగిన తేదీ, సమయంతో కూడిన ప్రణాళికను తయారుచేసుకోవాలి.
4. కావలసిన పరికరాల జాబితా: ప్రయోగం చేయడానికి అవసరం అయిన పరికరాల జాబితాను ఇక్కడ వ్రాయాలి.
5. ప్రయోగ నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు: ప్రయోగర చేసేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఇక్కడ వ్రాయాలి.
6. ప్రయోగం నిర్వహించిన విధానం :ప్రయోగాన్ని ఏ విధంగా చేసారో చక్కగా పాయింట్ల రూపంలో ఇక్కడ రాయాల్సి ఉంటుంది.
7. ప్రయోగ ఫలితము : ప్రయోగ ఫలితాన్ని ఇక్కడ రాయాలి. ఒకవేళ గణనలు ఉన్నట్లయితే గణనలు చేసి ఫలితాన్ని రాబట్టాలి.
8. ముగింపు: ప్రయోగము నిర్వహించిన విధానమును గురించి, వచ్చిన ఫలితాలను గురించి రాయాలి.
9. వనరులు మరియు పరిశీలించిన పుస్తకములు : ప్రయోగ నిర్వహణకు అవసరం అయిన సమాచార సేకరణలో ఉపయోగించుకున్న వనరులు లేదా పుస్తకాల గురించి ఇక్కడ రాయాలి.
10. కృతజ్ఞతలు: సమాచార సేకరణలో సహకరించిన ఉపాధ్యాయ బృందానికి, ఇంటర్నెట్ సెంటర్ వారికి, పుస్తకాలు ఇచ్చిన వారికి మరియు సహకరించిన ఇతరులందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తూ ప్రాజెక్టు నివేదికను ముగించాలి.

M.ADITHYA KUMAR, SA, ZPSS THALLAMPADU

Mobile No. : 9247890004

Contact at : kumaraditya369@gmail.com

Visit at : http://fpst-khammam.weebly.com